RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 01 పేజీలు: 12 గురువారం 12 జూన్ 2025

## గత ఐదేళ్లలో

# ఈ పరిస్థితి ఉందా?


మన సాక్షి గొంతుక డెస్క్ రైతుల పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారిందని వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని అన్నారు. పొదిలిపొగాకు బోర్డు సందర్శించి అక్కడి రైతులతో మాట్లాడిన అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు.రైతులు రాష్ట్రంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు నానా అవస్థలు పడుతున్నారని, రైతులను పట్టించుకునే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదని జగన్ అన్నారు.ప్రకాశం జిల్లాలోనే ఇద్దరు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని జగన్ గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదని ఆయన అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులకు మేలు జరిగితే, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులనుపట్టించుకోవడం లేదని అన్నారు. ఖరీఫ్ లో తాము పెట్టుబడి సాయం అందిస్తే చంద్రబాబు వచ్చిన తర్వాత ఇంతవరకూ సాయం అందించలేదనిచెప్పారర. ఆరు వేలుకాకుండా ఇరవై వేల రూపాయలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు మళ్లీ వాటినిఎగ్గొట్టేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నాడని విమర్శించారు.



# 1 నుంచి ఆధార్‌తోనే తత్కాల్ టికెట్లు




మన సాక్షి గొంతుక డెస్క్ ఆధార్ ప్రామాణీకరణ ఉన్న వారు మాత్రమే వచ్చే నెల 1వ తేదీ నుంచి తత్కాల్ పథకంలో రైలు టిక్కెట్లు బుక్ చేసుకోవాలని రైల్వే మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.తత్కాల్ ప్రయోజనాలు అందరికీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని వివరించింది. 'జులై 1వ తేదీ నుంచి ఆధార్ ప్రామాణీకరణ ద్వారా మాత్రమే ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్‌లోనూ, దాని యాప్‌లోనూ తత్కాల్ పథకం కింద టిక్కెట్లు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది' అని స్పష్టం చేసింది. ఓటిపి ద్వారా ధృవీకరించిన తర్వాత మాత్రమే భారతీయ రైల్వేలకు చెందిన కంప్యూటరైజ్డ్ ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ కౌంటర్లు, అధీకృత ఏజెంట్ల వద్ద తత్కాల్ టిక్కెట్లు లభిస్తాయని తెలిపింది.




## నూనె శ్రీధర్ అక్రమాస్తులు

# వందల కోట్లు


మన సాక్షి గొంతుక డెస్క్ నీటిపారుదల శాఖ ఈఈ నూనె శ్రీధర్ నివాసం, కార్యాలయం, అతని బంధువుల ఇళ్లలో ఏసీబీ అధికారులు జరిపిన సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తించారు.రెండు కార్లు, బంగారు ఆభరణాలు, బ్యాంకులో భారీగా నగదు నిల్వలు తనిఖీల్లో బయటపడ్డాయి. శ్రీధర్ తన పదవిని అడ్డం పెట్టుకొని భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టినట్టు ఏసీబీ నిర్ధరించింది. దీంతో నూనె శ్రీధర్‌పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసిన అధికారులు అతన్ని అరెస్టు చేసి నాంపల్లి కోర్టులో హాజరు పర్చారు. మరికొన్ని ప్రాంతాల్లో సోదాలు నిర్వహించాల్సి ఉందని ఏసీబీ అధికారులు తెలిపారు.



## తెలంగాణ కొత్త మంత్రులకు

# శాఖలు కేటాయింపు

మన సాక్షి గొంతుక డెస్క్ ముగ్గురు తెలంగాణ కొత్త మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి శాఖలు కేటాయించారు. గడ్డం వివేక్ వెంకటస్వామికి కార్మిక, న్యాయ, క్రీడల శాఖను కేటాయించారు.వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, కమర్షియల్ టాక్స్ శాఖలు కేటాయించారు. అడ్లూరి లక్షణ్ కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను ఇచ్చారు. పాత మంత్రుల శాఖల్లో ఎలాంటి మార్పులు చేయలేదు





## డిజిటల్ చెల్లింపులపై ఛార్జీ..?

# క్లారిటీ ఇచ్చిన కేంద్రం

మన సాక్షి గొంతుక డెస్క్ బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వంటి వాటాదారులతో సంప్రదించిన తర్వాత, యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు అంశంపై ఒకటి, రెండు నెలల్లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉందనే వచ్చాయి. అయితే ఈ విషయంపై కేంద్ర ఆర్థిక శాక ఒక క్లారిటీ ఇచ్చింది. యూపీఐ చెల్లింపులపై ఎలాంటి ఛార్జీలు విధించడం లేదంటూ స్పష్టం చేసింది.

# తల్లికి వందనం అమలుకు గ్రీన్ సిగ్నల్




మన సాక్షి గొంతుక డెస్క్ సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్ చెప్పారు. సూపర్ సిక్స్ లో మరో ముఖ్యమైన హామీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా రేపు(జూన్ 12) తల్లులకు కానుకగా తల్లికి వందనం అమలు చేయనున్నారు.తల్లికి వందనం నిధుల విడుదలకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి 15వేలు జమ కానున్నాయి. 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు బ్యాంకు ఖాతాల్లో జమ చేయనుంది ప్రభుత్వం.ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మ్యానిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయించారు సీఎం చంద్రబాబు. 67లక్షల 27వేల 164 మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని వర్తింప జేయనున్నారు. తల్లికి వందనం స్కీమ్ కింద తల్లుల ఖాతాల్లో రూ.8వేల 745 కోట్లు జమ చేయనుంది ప్రభుత్వం.1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్టియర్ లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం అమలు చేయనున్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు



మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక (ప్రీ ప్రైమరీ) తరగతుల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సర్కారు బడుల్లో ఒకటో తరగతి నుంచి చదువుకునే అవకాశం ఉండగా...ప్రైవేట్ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు నడుస్తున్నాయి. పిల్లలకు మూడేళ్లు నిండగానే తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారని, దానివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఏటేటా విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని భావిస్తున్న ప్రభుత్వం.. శిశు విద్యను ప్రారంభించాలని నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా 210 పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. 2025-26 విద్యా సంవత్సరానికి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకోవాలని డీఈవోలకు సూచించింది.



# కెసిఆర్ కు మద్దతుగా బచ్చన్నపేట బిఆర్ఎస్ నాయకులు

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు హాజరు అవడంతో వారికి మద్దతుగా హైదరాబాద్‌లోని బి.ఆర్.కె భవన్‌కు రావాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.దీంతో బచ్చన్నపేట మండల బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు హైదరాబాద్‌కు చేరుకున్నారు. జై కేసీఆర్ జై తెలంగాణ జై కేసీఆర్ అంటూ ప్లా కార్డులు పట్టుకొని మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బొడిగం చంద్రారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్, ఎంపిటిసిలపోరం మండల మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్, ఈదులకంటి ప్రతాపరెడ్డి, బాల్రెడ్డి, మహేందర్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి చందు, మూషిని రాజు, కోనేటి స్వామి,ఎండి షబ్బీర్ ,వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి గంధ మల్ల నరేందర్ సిద్ధారెడ్డి, కొప్పరపు శ్రీనివాస్ రెడ్డి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# తోమా ల పల్లి గ్రామం లోని భూ భారతి సదస్సు

ఖిల్లా ఘనపూర్ మండల్ మన సాక్షి గొంతు క ప్రతి నిధి రామకృష్ణ శ్రీనివాస్ 11-6-2025పెబ్బేరు మండల్ పరిధి లోని తోమా ల పల్లి గ్రామం లో భూ భారతి సదస్సు నిర్వహించి రైతుల దగ్గర దరఖాస్తు లు తీసుకోవడం జరిగింది. భూ భారతి కొత్త చట్టంపై అధికారులు రైతులకు ఎలా పని చేస్తుంది అని గ్రామ రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది...ఈ కార్యక్రమం లొ మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర రావ్ సూపర్టెండెంట్ నందకిశోర్ జూనియర్ అసిస్టెంట్ వంశీ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి వీరేష్ కుమార్, గ్రామ అధ్యక్షుడు గుడిసె శ్రీనివాసులు రాముడు మొగులన్న సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ మ హ దేవుడు యూత్ అధ్యక్షుడు శివ కుమార్ ఉమేష్ గౌడ్ గ్రామ ప్రజలు యువ కులు రైతు అవగాహన సదస్సు లొ పాల్గొన్నారు

## తల్లిదండ్రుల ప్రదర్శన కార్యక్రమానికి హాజరైన

గద్వాల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాస్ హనుమంతు నాయుడు



గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 11( మన సాక్షి గొంతుక)ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలిబాలల హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లితండ్రుల ప్రదర్శన కార్యక్రమానికి హాజరైన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు గద్వాల నియోజకవర్గంలోని ముఖ్యంగా గట్టు,కె.టీ.దొడ్డి మండలాల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా సంవత్సరం ప్రారంభం నుండే అవసరమైన ఉపాధ్యాయులను నియమించాలని బాసు హనుమంతు నాయుడుగారు డిమాండ్ చేశారు...ఈరోజు బాలల హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నందు నిర్వహించిన తల్లితండ్రుల ప్రదర్శన కార్యక్రమానికి బాసు హనుమంతు నాయుడు గారు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గట్టు మండలంలోని మొత్తం 46 పాఠశాలలు మరియు కేటి దొడ్డి మండలంలోని 36 పాఠశాలలు ఉంటే అందులో ఉపాధ్యాయులు మాత్రం గట్టు మండలంలో 176 పోస్టులు శాంక్షన్ అయితే 142, పని చేస్తున్నారని అన్నారు..మరియు కె.టీ.దొడ్డి మండల్లోని 16 ప్రభుత్వ పాఠశాలలకు 107 శాంక్షన్ అయితే 100 ఉపాధ్యాయులు మాత్రమే భర్తీ చేశారని, అని అన్నారు... ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మొత్తం కలిపి ఒకరు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు.. వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా అధికార యంత్రం చర్యలు తీసుకొని ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు...

ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు,ఆతుకూరి రెహమాన్,నూర్ పాషా,డి.శేఖర్ నాయుడు,గంజిపేట రాజు,కురవ పల్లయ్య,రాజు నాయుడు,ఆంజనేయులు,మద్దిలేటి,శ్రీ రాములు,ఎండి.మాజ్,సామెలు,వెంకటేష్,కామేష్ మరియు తదితరులు పాల్గొన్నారు...





# ఆలయాల అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 11 (మన సాక్షి గొంతిక)జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు చిన్నారెడ్డి మరియు దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామేయర్ కి స్వాగతం పలికారు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రసాద్ స్కీం భవనంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొని ఆలయ అభివృద్ధిపై పలు సలహాలు సూచనలను ఎమ్మెల్యే చేశారు వీరి వెంట జిల్లా కలెక్టర్ మరియు దేవాలయం అధికారులు,ప్రభుత్వ అధికారులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు



## ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల గ్రామ కమిటీ ఎన్నికలకు స్వాగతం పలుకుతున్న మాదిగ జాతి

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జోన్ 11 (మన సాక్షి గొంతుక)రాజోలి మండలం తుంగభద్ర నది తీర ప్రాంతంచిన్న గ్రామం లో ముండ్ల దీన్నే లోఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల గ్రామ కమిటీ ఎన్నికకు స్వాగతం పలుకుతున్న మాదిగ జాతి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు కుల పెద్దలు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి రాష్ట్ర సీనియర్ నాయకులు దండోరా భాస్కర్ మాదిగన్న ఆధ్వర్యంలో రాజోలి మండలం లో నూతన నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ జిల్లా కోకన్వీనర్ మీసాల గణేష్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు స్థానిక జోగులాంబ జిల్లా కో కన్వీనర్ కమలాకర్ గ్రామ కుల పెద్దలు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు కుల పెద్దలు స్థానిక గ్రామ ప్రజలు ఆదామ్ ఎలీషా మౌలాలి శేషన్న నాగరాజు కుల పెద్దలు పాల్గొన్నారు.

# కెసిఆర్ కు సంపూర్ణ మద్దతు పలికిన..

కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్.



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 11 హైదరాబాద్ షాద్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ అంజయ్య యాదవ్ రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ బూర్గుల రామకృష్ణ భవన్ కాలేశ్వరం ప్రాజెక్టు విచారణకు బయలు దేరిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కి మద్దతుగా బయలుదేరిన కొందుర్గు మండల బిఆర్ఎస్ సీనియర్ పార్టీ నాయకులు కేటీఆర్ యువసేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి విజయకుమార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు.

# ఫోక్ గాయకురాలు మంగ్లీ బర్త్ డే వేడుకల్లో డ్రగ్స్ కలకలం...?

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 11 సుప్రసిద్ధ పోకు గాయకురాలుగా తెలుగు రాష్ట్రాల్లో మంచి పేరు సంపాదించిన మంగ్లీ కి పోలీసులు ఊహించని షాక్ ఇచ్చారు. మంగ్లీ తన స్నేహితులతో కలిసి చేవెళ్ల లో గల త్రిపుర రిసార్ట్ లో ఇటీవల నిర్వహించిన బర్త్ డే పార్టీ చాలా పెద్ద దుమారానికి తెరతీసింది. పార్టీ సందర్భంగా డ్రగ్స్ వినియోగించినట్లు ఆరోపణలు వెల్లడి కావడంతో చేవెళ్ల పోలీసులు మంగ్లీ తో పాటు పలువురిపై కేసులు నమోదు చేశారు. పోలీసుల అనుమతి లేకుండా నిశ్శబ్దంగా జరుగుతున్న వేడుకపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. భారీగా గంజాయి ప్యాకెట్లు విదేశీ మద్యంతో పాటు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది. అనుమానితులను అక్కడికక్కడే పరీక్షలు చేయగా పలువురికి గంజాయి పాజిటివ్ గా తేలినట్లు సమాచారం అక్కడ జరిగిన పార్టీలో పాల్గొన్న వారిలో కొంతమంది ప్రముఖులు సోషల్ మీడియా కు సంబంధించిన వ్యక్తులు ఉన్నట్లు తెలుస్తుంది. మంగ్లీ కి కూడా విచారణ నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం కేసు విచారణ దశలో ఉండగా మరిన్ని వివరాలు త్వరలో వెలుగులోకి రానున్నాయని సమాచారం. కాగా అనతి కాలంలోనే మంగ్లీ తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాలలో మంచి పేరు సంపాదించింది. పల్లె పాటలు నుండి సినీ గీతాల వరకు తన స్వరాన్ని వినిపించిన మంగ్లీ ఇటువంటి వివాదంలో ఇరుక్కోవడం తన అభిమానులలో అసంతృప్తిని కలిగిస్తుంది.

# కార్యవర్గ సమావేశం



ఖిల్లా ఘనపూర్ మండల్ మన సాక్షి గొంతు క ప్రతి నిధి రామకృష్ణ శ్రీనివాస్ 11-6-2025 గణపూర్ మండల కేంద్రం లొ వికసిత్ భారత్ మోడీ గారి 11 ఏళ్ల సుపరి పాలన కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి మండల కార్యశాల మరియు కార్యవర్గ సమావేశం జరిగింది ఈ సమావేశం లొ మోడీ గారు అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరణ ఇస్తూ బీజేవైఎం మండల అధ్యక్షులు కొరిగెల గోపి ముదిరాజ్ మాట్లాడుతూ రానున్న సంస్థగత ఎన్నికలలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో వార్డు మెంబర్లు ఎంపిటిసి జడ్పిటిసి లకు అన్నిచోట్లో ఈసారి బిజెపి బలమైన పోటీ చేయాలని కార్యకర్తలను ఈ వేదిక ద్వారా కోరడం జరిగింది



# ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 11 మహాజన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా జూలై 7న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం మరియు ఎమ్మార్పీఎస్ జెండా గద్దెల నిర్మాణం కొరకు గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణంలో భాగంగా నీరుకుళ్ళ గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులునద్దునూరి రఘు మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ మరియు మాదిగ మహిళా సమైక్య నూతన గ్రామ కమిటీ ఎన్నిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుగద్దల సుకుమార్ మాదిగ హాజరైఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని నియమించడం జరిగింది. అధ్యక్షులు అర్శం అనిల్ మాదిగ ,ప్రధాన కార్యదర్శి కొమ్ముల శరత్ మాదిగ ఉపాధ్యక్షులు అర్శం రాజు మాదిగ నాగరపు అనిల్ మాదిగ కార్యదర్శులు వడ్డేపల్లి ప్రశాంత్ మాదిగ ,అర్శం సతీష్ మాదిగ సహాయ కార్యదర్శులు వేల్పుల ప్రదీప్ మాదిగ అర్షం వినయ్ మాదిగ ,మాదిగ మహిళా సమైక్య గ్రామ కమిటీ అధ్యక్షురాలు అర్శం శ్యామల మాదిగ ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి ప్రవళిక మాదిగ ,ఉపాధ్యక్షురాలు అర్షం శశిరేఖ మాదిగ కార్యదర్శి బస్కే సువర్ణ మాదిగ ,సహాయ కార్యదర్శి అర్షం భద్రమ్మ మాదిగ ,ఈ కార్యక్రమంలో అర్షం బలరాం మాదిగ గ్రామ మాజీ సర్పంచ్ ,ఎర్ర రాము మాదిగ ఎం ఆర్ పి ఎస్ నాయకులు ,అర్షం సుధాకర్ మాదిగ ,అర్షం సాగర్ మాదిగఎం ఆర్ పి ఎస్ మండల నాయకులు మరియు గ్రామ కుల పెద్దలు ,యువకులు , మహిళలు పాల్గొన్నారు.గద్దల సుకుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హనుమకొండ జిల్లా. మొదలగువారు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారులకు పట్టాలు పంపిణీ

మన సాక్షి గొంతు క ఖిల్లా ఘనపూర్ మండల్ ప్రతి నిధి రామకృష్ణ శ్రీనివాస్ 11-6-2025



ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారులకు పట్టాలు పంపిణీ చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడిఅర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారువనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి మున్సిపాలిటీ మరియు వనపర్తి మండలం లబ్ధిదారులకు పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి గారు పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి మాట్లాడుతూగత పాలకులు పేద ప్రజల సమస్యలను పట్టించుకోలేదని ఈ ప్రజా పాలనలో పేద ప్రజల సమస్యలే పరిష్కారం దిశగా ముందుకు వెళుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజలకు ఇల్లా పట్టాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇల్లు నిర్మించిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లలోనే మీ ఆహ్వానం మేరకు మన ప్రభుత్వంఇచ్చే సన్న బియ్యంతో మీ ఇంట్లోనే భోజనం చేసి వస్తానని హామీ ఇచ్చారు.బిలిగత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని పేద ప్రజలను మోసం చేశారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ఇల్లు లేని ప్రతి బీద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారుబిలికాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు ఇందిరమ్మ లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 12 జూన్ 2025

## సొంత పార్టీపై కాంగ్రెస్ నేత అంజన్ కుమార్ యాదవ్ సంచల వ్యాఖ్యులు.



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 11 హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ సొంత పార్టీ కాంగ్రెస్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల ముందు పార్టీలో చేరిన వారు తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారు ఈరోజు పదవులు అనుభవిస్తున్నారని వారిని చూస్తే కడుపు మండుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుత మంత్రివర్గంలో పోరాటం చేసిన వారు ఎవరు లేరని ఆయన ఘాటుగా విమర్శించారు పార్టీ కోసం పని చేసిన వారి కాకుండా సంవత్సరం క్రితం పార్టీలో చేరిన వారికి అవకాశాలు ఇస్తున్నారని ఆయన ముషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీపై ఘాటుగా వ్యాఖ్యలు చేశారు.



## మంత్రి డాక్టర్ శ్రీహరి ని మర్యాద పూర్వకంగా కలిసిన

మన సాక్షి గొంతుక ఖిల్లా ఘనపూర్ మండల్ ప్రతి నిధి రామకృష్ణ శ్రీనివాస్ 11-6-2025తెలంగాణ రాష్ట్ర మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ శ్రీహరి గారిని 10-6-25 వనపర్తి జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ శ్రీరంగా పూర్ మండల్ అధ్యక్షులు రాములు యాదవ్ హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది అలాగే వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది కార్యక్రమం లో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాజీవ్ రెడ్డి పెద్దమందడి అధ్యక్షుడు పెంటన్న పెబ్బేరు మండల్ నాయకుడు సా దేవుడు ఎల్ల స్వామి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు



## మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వాకిటి శ్రీహరి కి కలిసిన. జెడ్పి మాజీ చైర్ పర్సన్,

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 11 (మన సాక్షి గొంతిక )తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన ప్రభుత్వంలో నూతనంగా రాష్ట్ర మంత్రివర్యులుగా బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మక్తల్ లోని ఆయన క్యాంప్ కార్యాలయంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య.మర్యాద పూర్వకంగా కలిసి నోటు పుస్తకాలు బహుకరించి సన్మానించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,మహ్మద్ ఇసాక్, డిటిడిసి నర్సింహులు,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్,లత్తిపురం వెంకట్రామిరెడ్డి, భాస్కర్ యాదవ్, వెంకటస్వామి గౌడ్,ఎల్లప్ప,పులిపాటి వెంకటేష్,డి.ఆర్.శ్రీధర్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, సద్దనోముపల్లి గోపాల్,జమ్మిచేడు ఆనంద్,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, పాతపాలెం ఆనంద్ గౌడ్,పటేల్ శ్రీనివాసులు,బాలకృష్ణ నాయుడు,దడవాయి నర్సింహులు,అయ్యప్ప, సిక్కిల మల్దకల్ తదితరులు ఉన్నారు

## హనుమనామస్మరణతో కొండగట్టు గిరి ప్రదక్షిణ



మన సాక్షి గొంతుక ,/మల్యాల మల్యాల మండలం కొండగట్టు గిరిప్రదిక్షణ చిలుకూరి బాలాజీ స్వామి శివాలయం ప్రధాన అర్చకులు శ్రీ సురేష్ ఆత్మరాం ఆద్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ గిరిప్రదక్షణ ప్రతి పౌర్ణమి రోజు జరుగుతుంది.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ కొండ చుట్టూ తిరగడమే గిరి ప్రదక్షిణ. కొండ చుట్టూ కుడివైపుగా ప్రదక్షిణ చేయాలి.కొండగట్టు గిరి ప్రదక్షిణ చేయడం వల్ల పాపాలు తొలగుతాయని, మోక్షం సిద్ధిస్తుంది, శని పీడ గ్రహ దోషాలు పోతాయన్నారు. ప్రదక్షిణ చేయడం వల్ల పునర్జన్మ నుంచి విముక్తి ఉంటుందన్నారు. గిరి ప్రదక్షిణ కోసం వేసే ప్రతీ అడుగు సంతోషాన్ని, భక్తి భావం పెంచుతుందన్నారు. గిరి ప్రదిక్షణ ను మహెూత్తర కార్యంగా చాలా మంది భావించి రాష్ట్ర నలుమూలల నుండి ప్రతి పౌర్ణమి రోజు ఉదయాన్నే భక్తులు కొండగట్టు చేరుకొని గిరి ప్రదీక్షణలో పాల్గొని స్వామి వారిని దర్శనం చేసుకోని కృపకు పాత్రులవుతున్నారని తెలిపారు.ఈ సందర్భంగా దాతలు ఇచ్చిన పుస్తకాలు, పెన్నులను గిరి ప్రదక్షణలో పాల్గొన్న తల్లిదండ్రులకు ఇచ్చారు.



## కాంగ్రెస్ పార్టీ మండల్ సోషల్ మీడియా అధ్యక్షునిగా ఎర్ర నవీన్ కుమార్

### తెలంగాణ స్పోర్ట్స్ అథారిటిక్ చైర్మన్ శివసేన రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామానికి చెందిన ఎర్ర నవీన్ కుమార్ కి మహేశ్వరం మండల్ సోషల్ మీడియా అధ్యక్ష పదవి. మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మరియు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి అమీర్పేట్ గ్రామానికి చెందిన ఎర్ర నవీన్ కుమార్ కి మహేశ్వరం మండల్ సోషల్ మీడియా అధ్యక్షునిగా నియమిస్తూ.. నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుంది పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కందుల సమతా ప్రకాష్ మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఐఎన్ టియుసి కార్మిక శాఖ అధ్యక్షులు నడకుల శివ, మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ కార్యగరి శ్రీధర్ మహేశ్వర్ మండల్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గొల్లూర్ రాజు, డబిల్గూడ గ్రామ శాఖ అధ్యక్షులు బొర్రా దయాకర్, మాణిక్యమగుడా ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు వడ్డే మోని దావీద్, ఎర్ర నవీన్ కుమార్ మాట్లాడుతూ... ఇన్ని రోజులు పార్టీ కోసం కష్టపడి పని చేసినందుకు నన్ను నమ్మి సోషల్ మీడియా మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకుగాను కేఎల్ఆర్ కి మరియు దేప భాస్కర్ రెడ్డికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులకు మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తానని తెలియజేయడం జరిగింది

## రాజేంద్రనగర్ అభివృద్ధికి శంకుస్థాపనలు



రూ.7.30 కోట్లతో మౌలిక వసతుల పనులకు శ్రీకారం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

రాజేంద్రనగర్ /జూన్ 11మన సాక్షి గొంతుక(బండ్లగూడ): నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, అవసరమైన అన్ని మౌలిక వసతుల పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.బుధవారం ఆయన బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డ్ 2, 3, 5, 6, 7, 13, 14ల్లో మొత్తం రూ.7 కోట్ల 30 లక్షలతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు.



హిమగిరి నగర్ పెద్దమ్మ టెంపుల్, కపిల్ నగర్, ఎల్ఎన్ఎస్ కాలనీ, పివిన్టి కాలనీ, నర్సారెడ్డి కాలనీ, పద్మశ్రీ హిల్స్ వంటి కాలనీల్లో ఈ పనులు జరగనున్నాయి.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన మాట్లాడుతూ... "ప్రజల అవసరాలే మా ప్రథమ ప్రాధాన్యం. మౌలిక వసతుల కల్పనకు అన్ని రకాలుగా కృషి చేస్తున్నాం. నాణ్యతా ప్రమాణాలతో, పారదర్శకంగా అభివృద్ధి పనులు సాగాల్సిందిగా అధికారులను ఆదేశించాం. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు షేక్ మహమ్మద్ ముజీబ్, గంగినేని నాగేశ్వరరావు, మామిళ్ల రమేష్, పటేల్ భరత్, మోతుకూరి సందీప్ రెడ్డి, కాశీం, శేఖర్, రఘు, షబ్బీర్, వినోద్, రాకేష్, సాయి తదితరులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, వందలాది స్థానికులు పాల్గొన్నారు.

## రైతన్నాలు మీరు చల్లగా ఉండాలి



గద్వాల్ జిల్లా ప్రజలకు విజయభాస్కర్ జూన్ 11 (మన సాక్షి గొంతుక)జొగులాంబం గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు మండలం జల్లాపురం గ్రామంలో ఏరువాక పౌర్ణమి వ్యవసాయ సీజన్ ప్రారంభానికి సూచికగా జల్లాపురం గ్రామ రైతులు సంబరంగా నిర్వహించుకునే సంప్రదాయ పండుగ.ఈ పండుగా ఏడాదికోసారి వచ్చే ఏరువాక పౌర్ణమి వేడుకలు ఈ గ్రామంలో అంబరాన్నంటాయి. రైతుల పండుగ ఏరువాక పౌర్ణమిని మానవపాడు మండల అన్ని గ్రామాల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. రైతులు వ్యవసాయ పనుల్లో తమకు చేదోడువాదోడుగా ఉంటున్న ఎద్దులకు రంగులద్ది, అలంకరణలతో సింగారించి వాటికి పూజలు చేశారు. ఈఏడాదిలో రైతులు వేసే పంటలు పుష్కలంగా పండాలని పొలంలో నాగలితో దిగే ఈ పవిత్రమైన రోజు రైతన్నలకు నిజమైన పండుగ రోజు అని అన్నారు అందరికీ అన్నం పెట్టే రైతన్నలు చల్లగా ఉండాలని గ్రామ రైతులు కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు మద్దిలేటి గ్రామ పై కావాలి మద్దిలేటి, మన్నెం మద్దిలేటి, నాయిక అయ్యప్ప, వడ్ల వెంకటేష్,సామాజిక కార్యకర్త శాంతకుమార్ తదితరులు పాల్గొన్నారు

## తుల్జా భవాని హెూటల్ ను ప్రారంభించిన చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల పరిధిలోని మోకిల గ్రామంలో బుధవారం తుల్జా భవాని హెూటల్ ను చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ ఫుడ్ లవర్స్ కు మోకిల అడ్డాగా మారిందన్నారు. అద్భుతమైన రుచులతో అన్ని రకాల టిఫిన్స్ లను అందిస్తుందని చెప్పారు. హెూటల్ కు వచ్చే కస్టమర్లకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. హెూటల్ ను ఏర్పాటు చేసిన కిషన్ నాయక్ కు భీమ్ భరత్ శుభాకాంక్షలు తెలిపారు. హెూటల్ ను ప్రారంభించిన భీమ్ భరత్ ను హెూటల్ యజమాని కిషన్ నాయక్ శాలువాతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు.



హెూటల్ యజమాని కిషన్ నాయక్ మాట్లాడుతూ హైదరాబాద్, శంకర్‌పల్లి పట్టణాలకు సమీపంలో మోకిల ఉండటంతో పాటుగా ఈ ప్రాంతం నుంచి హైదరాబాదుకు తరచుగా విద్యార్థులు, వ్యాపారవేత్తలు ప్రయాణిస్తుంటారు. చుట్టుపక్కల ఉన్న వివిధ గ్రామాల ప్రజలు, ఆహార ప్రియులు తమ అభిమాన బిర్యానీని తమకు దగ్గర్లోనే ఆస్వాదించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పెంటారెడ్డి, మోకిలా తండా మాజీ సర్పంచ్ నీలమ్మ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, దేవల నాయక్, అశోక్ నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ అభివృద్ధికి తూర్పులేరు!

### ప్రజల హక్కులను అపహరిస్తున్న ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక

### బడంగ్‌పేట్ 28వ డివిజన్ నేతలు కల్వకుంట్లకు బహిరంగ మద్దతు

బడంగ్‌పేట్, జూన్ 11 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసిన నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కి తూర్పులేరు అని మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ గృహశాఖ మంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. బడంగ్‌పేట్ మున్సిపాలిటీ 28వ డివిజన్ నాయకులు కల్వకుంట్లకు బహిరంగ మద్దతు ప్రకటించిన సందర్భంగా ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి, మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లింది. ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసాయి. కానీ ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పక్కనపెట్టి, నిధులను నిలిపివేసి, పథకాలను రద్దు చేస్తూ వారి హక్కులను అపహరిస్తోంది. అలాంటి ప్రభుత్వానికి ప్రజలే గుణపాఠం చెబుతారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న 28వ డివిజన్ నాయకులు మాజీ కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, బొట్టు వెంకటేష్ గౌడ్, కర్ణకోట నరేష్, అమదపురం రాజు గౌడ్, పవన్ కుమార్, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, నరీమళ్ల శ్రీనివాస్, సాయి కృష్ణ కిట్టు, శివ, రమేష్ బాబు తదితరులు మాట్లాడుతూ "తెలంగాణకు తిరుగులేని నాయకుడు కేసీఆర్. ఆయన తెచ్చిన అభివృద్ధి ప్రతి ఇంటిలోనూ కనిపిస్తుంది. బడంగ్‌పేట్ వంటి ప్రాజెక్టుల అభివృద్ధిలో కేసీఆర్ పాత్ర అపూర్వం. కానీ నేడు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అభివృద్ధి ఆగిపోయింది. మేం సిద్ధంగా ఉన్నాం%౯% ప్రజల్లోకి వెళ్లి కేసీఆర్ నాయకత్వాన్ని మరోసారి గుర్తు చేస్తాం," అని గట్టిగా ప్రకటించారు.

## చిన్నారుల సమగ్ర అభివృద్ధే మా లక్ష్యం.



మన సాక్షి గొంతుక, షాద్ నగర్ ప్రతినిధి:చిన్నారుల కోసం నాణ్యమైన విద్యా బోధనతో పాటు పోషకాహారం అందిస్తామని అంగన్వాడి కార్యకర్త ఉమాదేవి సుజాత అన్నారు.అంగన్వాడి కేంద్రాల్లో అడ్మిషన్ శాతం పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమాన్ని వెలి జర్ల అంగన్వాడి కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు ఉమాదేవి, సుజాత మాట్లాడుతూ ....మూడు నుండి ఆరు సంవత్సరాల చిన్నారులు అంగన్వాడి పాఠశాలల్లో చేరడం వల్ల మానసిక, శారీరక ఎదుగుదల చక్కగా జరుగుతుంది. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే బాల్యంలోనే మంచి పునాది వేయాల్సి ఉంటుంది. అందుకే ప్రతి తల్లిదండ్రుడూ పిల్లలను సమయానికి అంగన్వాడి కేంద్రంలో చేర్చాలని తెలిపారు.అంగన్వాడిలో విద్యతో పాటు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తున్నట్టు తెలిపారు. పిల్లలు ఆనందంగా, ఉల్లాసంగా ఉండేలా అంగన్వాడి వాతావరణం ఉండటం తల్లిదండ్రులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. "అమ్మ మాట... అంగన్వాడి బాట..." అంటూ గ్రామ వీధుల్లో నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు.అంగన్వాడి కేంద్రాల పట్ల నమ్మకం పెంచేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, తల్లిదండ్రులు పెద్దఎత్తున హాజరై తమ మద్దతు తెలియజేశారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి

-నంది వనపర్తి లో రెవెన్యూ సదస్సు
మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు
బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:భూభారతి నూతన చట్టం అమలులో భాగంగా భూ సమస్యల పరిష్కారానికి భూభారతి వచ్చిందని అన్నారు. ప్రతి ఒక్కరూ రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. బుధవారం యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమి రికార్డులలో పేర్లు తప్పులు, విస్తీర్ణం ఎక్కువ తక్కువ, వారసత్వ భూములు, భూమి స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూమి సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాసు పుస్తకాలు లేకపోవడం, సాదా బైనామ కేసులు, హద్దుల నిర్ధారణ, తదితర భూమి సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు భూభారతి చట్టం ద్వారా విచారణ, నిర్దేశిత గడువులో సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. గ్రామంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉదయం నుండి సాయంత్రం వరకు రైతుల నుండి 101 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నర్ర శ్రీశైలం, కొంగళ్ల జోగిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మూడేడ్ల వెంకట్ రెడ్డి, నర్రె భాష, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయబ్ తహసిల్దార్ కీర్తి సాగర్, ఆర్ ఐ మురళి, ఏ ఎస్ ఓ కవిత, జూనియర్ అసిస్టెంట్ చంద్రకాంత్, రెవెన్యూ సిబ్బంది కరోబార్ మహేందర్ రైతులు పాల్గొన్నారు.

## పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంపెద్దవూర మండలం వాస్తవ్యులు అయినటువంటి వూర సాయిబాబ ఇటీవల కడుపునొప్పి ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలుసుకుని స్వయానా వారి స్వగృహానికి వెళ్ళి మరీ వారిని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేసిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్నవీరితో పాటు ఈ కార్యక్రమంలో పెద్దవూర మాజీ యంపిటిసి,మండల యంపిటిసిల ఫోరం అధ్యక్షులు పులిమాల కృష్ణారావు, తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,ఆరెగంటి రమేష్ గౌడ్,రావుల సాయి యాదవ్,చామల మధుసూదన్ రెడ్డి,వూర శ్రీను,వూర మహేష్, ముత్యాలు,నాగరాజు,వూర వెంకటేష్, ఎల్లేష్ పులిమాల,షేక్ అబ్దుల్ కరీం, గజ్జల శివారెడ్డి,వంగాల భాస్కర్ రెడ్డి, పోలోజు రమేష్ చారి,ఇస్రం లింగస్వామి,నితిన్, షేక్ రఫీ మరియు పెద్దవూర మండల కేంద్రము యూత్ తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరం డిపోని సందర్శించిన రీజినల్ మేనేజర్ సుధాపరిమిల

నూతనంగా నియమితులైన రీజినల్ మేనేజర్ సుధా పర్మిల మరియు డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవిలత

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్నటువంటి ఆర్టీసీ డిపోను సందర్శించిన రీజినల్ మేనేజర్ సుధా పర్మిల మరియు రీజినల్ డిప్యూటీ మేనేజర్ మాధవి లతలను నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి రీజినల్ మేనేజర్ మరియు డిప్యూటీ రీజినల్ మేనేజర్ కి మహేశ్వరం డిపో మేనేజర్ లక్ష్మీసుధాతో పాటు టీఎంయూ నాయకులు శంకర్ నాయక్, అక్తార్ పాషా, జితేందర్, కృష్ణ గౌడ్, రమేష్ రూప్ సింగ్, ప్రసాద్, శీను, శ్రీశైలం, ఎంఎస్ రెడ్డి కుమార్, సన్మానించడం జరిగింది

## పల్లా త్వరగా కోలుకోవాలని దర్గాలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన మైనార్టీ నాయకులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడి హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అభిమాన నాయకుడు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు జనగామలో అబ్దుల్లా బాబా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది.ఈ ప్రత్యేక ప్రార్థనల్లో జనగామ బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ యాకూబ్ పాషా,జనగామ పట్టణ బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ సాజిద్ భాయ్,జనగామ మండల బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు యాకుబ్ పాషా,బిఆర్ఎస్ యువ నాయకులు రిజ్వాన్,అమీర్,అమన్ తదితరులు పాల్గొన్నారు.

# తరతరాలుగా వస్తున్న ఎద్దుల పరుగు పందాలు



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 11 (మన సాక్షి గొంతుక)ఏరువాక పౌర్ణమి ఘనంగా కంచుపాడు గ్రామంలో.జోగులాంబ గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం కంచు పాడు గ్రామంలో తరతరాలుగా వస్తున్న ఎద్దుల పొందెము పరుగు పందెంల పరుగు పందెం జములమ్మ గుడి నుండి ఊర వాకిలికి వెళ్ళించడం జరిగింది.ఈ పందెంలో మొదటగా ఎల్ల గౌడ్ ఎద్దు వచ్చినది.మొదటగా పరుగు పందెం సాధించిన ఎద్దుకు బహుమతిగా మాజీ సర్పంచ్ శేషన్ గౌడు 1500/ నజరానా రైతు సంఘం సమక్షంలో అందజేశారు.రెండవ బహుమతి గొల్ల మద్దిలేటి పరుగెత్తడం జరిగింది. ఇందులకు మణి ప్రకాష్ ?1000/ రైతుల సమక్షంలో అందజేసారు.ఈ పండుగలో అనేకమంది గ్రామ ప్రజలతోపాటు రైతులు, రైతు సంఘం నాయకులు పాముల ఆంజనేయుడు,వెంకటేశ్వర రెడ్డి రామానంద రెడ్డి,గుందిమల్ల సూరి గొల్ల ఆంజనేయులు, అటో రాముడు, రామకృష్ణ, వడ్డే వెంకటన్న తదితరులు పాల్గొన్నారు. ఆ తర్వాత గ్రామంలోని ప్రతి కాడి ఉరవాకిటి లో ఎల్లించి దోర్నాన్ని కొట్టడం జరిగింది.ఈ పండగ ప్రతి సంవత్సరం లాగే గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా పాల్గొని సంతోషాలు పంచుకోవడం జరిగింది. ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఈ సంవత్సరము వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి రైతుల కుటుంబాలలో సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలు కలగాలని దేవుని మొక్కడం జరిగింది.




## జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో 50 శాతం రాయితీ.

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు పూర్తి రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ తరుపున చేసిన వినతికి స్పందించిన డిఈఓ 50 శాతం రాయితీ ఇవ్వాలని బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని ఏలక్ట్రానిక్, ప్రింట్ మీడియా లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేటు పాఠశాలలో పిల్లల చదువులకు ఫీజులు భారంగా మారాయని జిల్లా కలెక్టర్ తో పాటు డిఈఓ దృష్టికి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా నేతృత్వంలోని బృందం తీసుకెళ్లటంతో ఈ మేరకు ఆయన ఉత్తర్వులు ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డికి,డి ఈ ఓ సుశీందర్ రావకు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, కార్యదర్శి సత్యనారాయణలు,ఏలోక్ట్రానిక్ మీడియా అధ్యక్ష,కార్యదర్శులు శ్రీశైలం, శ్రీనివాస్ లు ధన్యవాదాలు తెలిపారు. అన్ని పాఠశాలల్లో వర్తించేలా చూడాలని కోరారు.

## కొత్తగా ఎంపికైన సంఘ బంధం కమిటీ మెంబర్లకు శిక్షణ కార్యక్రమం




మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు : గుర్రంపోడు మండల మహిళా సమాఖ్య కార్యాలయం నందు కొత్తగా ఎంపికైన సంఘ బంధం కమిటీ మెంబర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఇట్టి శిక్షణ కార్యక్రమానికి సంఘ బంధం అధ్యక్షురాలు కార్యదర్శి కోశాధికారి హాజరు కావడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి జిల్లా నుండి గౌరవ డిఆర్డిఓ శేఖర్ రెడ్డి మరియు ఎంపీడీవో మేడం అదేవిధంగా డిపిఎం బ్యాంక్ లింకేజ్ రామలింగయ్య, ఏపిఎం యాదయ్య సీసీ రాజేశ్వరి హాజరు కావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డిఆర్డిఓ మాట్లాడుతూ ప్రతి సంఘ బంధంలో కొత్తగా కమిటీ మెంబర్లను ఎన్నుకోని వారికి మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరుగుతుంది కావున ఇట్టి కార్యక్రమాన్ని సంఘ బంధం సభ్యులు వినియోగించుకోవాలని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో వారి యొక్క విధులు వారి యొక్క బాధ్యతలను డిఆర్డిఓ తెలియజేయడం జరిగింది. ప్రతి గ్రామ సంఘం సమావేశం తప్పనిసరిగా నిర్ణయించిన తేదీ ప్రకారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించాలి సంఘ బంధం సమావేశంలోనే మహిళలకు సంబంధించిన అన్ని విషయాలను చర్చించి తీర్మానం చేయాలని తెలియజేయడం జరిగింది.మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని మరియు వారికి స్వయం ఉపాధి కోసం ఎంటర్ప్రైజెస్ ప్రతి ఒక్క మహిళ నిర్వహించుకోవాలని తెలియజేయడం జరిగింది. ప్రతి ఇంటికి తప్పనిసరిగా మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని మురుగునీరు బయటికి వెళ్లకుండా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని తెలియజేయడం జరిగింది.అదేవిధంగా ప్రతి సమావేశానికి మండల స్థాయిలో గ్రామస్థాయిలో లైన్ డిపార్ట్మెంట్ నుంచి ఒక అధికారులు పిలిచి వారి యొక్క డిపార్ట్మెంట్కు సంబంధించిన పూర్తి వివరాలను సంఘ బంధం సమావేశంలో మరియు మండల సమైక్య సమావేశంలో తెలియచేయాలని తెలియజేసినారు. ప్రతి మహిళ పైన ఇన్సూరెన్స్ చేయడం జరిగింది. లోన్ బీమా మరియు ప్రమాద బీమాపైన డిఆర్డిఓ మహిళలకు క్షుణ్ణంగా తెలియజేయడం జరిగింది.



# రాజకీయ కుట్రలో భాగమే కెసిఆర్‌పై విచారణ

షాద్ నగర్ /జూన్ 11(మన సాక్షి గొంతుక )రాష్ట్రంలో అభివృద్ధిని పక్కన పెట్టి రియల్ ఎస్టేట్ మాఫియా అంతటా పాలన సాగిస్తుందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బిఆర్ఎస్ యువనాయకుడు, కేశంపేట మాజీ ఎంపీపీ, మాజీ ఎమ్మెల్యే వై అంజయ్య యాదవ్ తనయుడు వై రవీందర్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాజకీయ కుట్రలో భాగంగానే కాలేశ్వరం విచారణ చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చిన జాతిపిత కెసిఆర్ ను విచారణకు తీసుకువచ్చారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని తెచ్చినందుక లేక ఇన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలు తీసుకువచ్చినందుకు కెసిఆర్ ను విచారణ పేరిట వేధించడం అని ప్రశ్నించారు. మా పాలమూరు ఉమ్మడి జిల్లాలో లేబర్ ఎక్కడో ముంబాయి ఇతర రాష్ట్రాలకు వెళ్లి పనులు చేసుకునేవారని తెలంగాణ రాష్ట్రం వచ్చాక బీహార్ జార?ండ్ ఉత్తరప్రదేశ్ ఒరిస్సా తదితర రాష్ట్రాలకు చెందిన ఎంతో మంది లేబర్లు ఇప్పుడు తెలంగాణలో పనులు చేసుకుంటున్నారని ఇదంతా కెసిఆర్ పుణ్యం కాదా అని ప్రశ్నించారు. అలాంటి మహోన్నత వ్యక్తిని విచారణల పేరిట ఇలా పిలిపించడం ఎంతో బాధాకరమని రవీందర్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రభుత్వం నడిచినన్ని రోజులే అభివృద్ధి పథకాలు, పాలమూరు ప్రాజెక్టు పనులు జరిగాయని ఎప్పుడైతే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందో ఇక పనులు సాగలేదని యంత్రాలు కూడా తుప్పు పట్టి పోతున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ మాఫియా పాలన కొనసాగుతుందని పాలమూరు ప్రాజెక్టు పనులు రేవంత్ రెడ్డి చేపట్టినట్టయితే తమ లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు పనులు ఎప్పుడు జరిగి ఉండేదని అన్నారు. సాగునీటి వనరుల కోసం ఈ ప్రభుత్వం ఏం చేయడం లేదని వీటిని వదిలేసి లకచర్ల భూములు లాక్కోవడం, అక్రమంగా విత్తనాల కంపెనీల కోసం ప్రభుత్వం కృషి చేయడం లాంటి సంఘటనలు రాష్ట్రంలో ప్రజలను ఆందోళన గురిచేస్తున్నాయని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో రైతులే కాదు మామూలు ప్రజలు కూడా బతకలేని పరిస్థితికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎంతమంది రేవంత్ రెడ్డిలు వచ్చిన కెసిఆర్ ను ఏమి చేయలేరని రవీందర్ యాదవ్ హెచ్చరించారు..





# కిచ్చెన్నకు యాదవ సంఘాల సన్మానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) నాదర్ గుల్ శ్రీ లింగస్వామి గుట్ట ఆలయ కమిటీ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని సన్మానించారు.తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కలిసి యాదవ సంఘాల నాయకులు మెమోంటోను అందజేశారు.లింగమయ్య గుట్టపై వెలిసిన శ్రీ లింగస్వామి కల్యాణ మహోత్సవానికి సహకారంతో పాటు అధికార యంత్రాంగం సహకరించేలా కేఎల్ఆర్ మాట్లాడి యాదవ సంఘం నిర్వహించిన బోనాలు, కల్యాణ మహోత్సవానికి పూర్తి సహకారం అందించారని నాదర్ గుల్ యాదవ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## ఔటర్ సమీపంలో ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి



మన సాక్షి గొంతుక ప్రతినిధి అబ్దుల్లాపూర్మెట్:ఔటర్ సమీపంలో ఓ వ్యక్తి ఆత్మహత్య కు పాల్పడిన ఘటన అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. అబ్దుల్లాపూర్ మెట్ ఎస్ఐ మాధవ రావు తెలిపిన వివరాల ప్రకారం... పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని బలిజగూడ రోడ్డులో ఉన్న ఏఎల్ నగర్ వెంచర్ లో గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య కు చేసుకున్నాడని డయాల్ 100 కు ఫోన్ ద్వారా సమాచారం రావడంతో వెంటనే అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రాథమిక విచారణలో అతను వనస్థలిపురం చెందిన మనోహర్ రెడ్డి 41 సంవత్సరాలు తండ్రి హమారా రెడ్డి గా గుర్తించారు. దింతో పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సింది.

## మృతి చెందిన స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:మృతి చెందిన తోటి స్నేహితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎస్ఎస్సి 2007-2008 బ్యాచ్ స్నేహితులు.. వివరాలోకి వెళ్తే, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలోని సూర్యోదయ కాలనీకి చెందిన కొమ్ము నగేష్ గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. అయన స్నేహితులైన 10వ తరగతి 2007-2008 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు తమ స్నేహితుడు అకాల మరణాని జీర్ణించుకోలేక బుధవారం నగేష్ నివాసానికి వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పి రూ.15 వేల 700 రూపాయల నగదును, 100 కిల్లోల బియ్యంను మృతుడు నగేష్ కుటుంబానికి అందజేశారు. వారి కుటుంబ సభ్యులు స్నేహితులకు కృతజ్ఞతలు తెలియజేశారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 12 జూన్ 2025

## వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో దామాషా పద్ధతిలోనే టికెట్లు

### బీసీలకు 42శాతం, ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేస్తాం: లికిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

### మహేశ్వరం నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ - 2 సమావేశం.



మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులు, వచ్చే ఎన్నికల్లో టికెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి గారు సామాజిక న్యాయం పాటించేందుకు కసరత్తు చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఇవాళ సాయంత్రం బ్లాక్ కాంగ్రెస్ - 2 (ఆర్కేపురం, సరూర్నగర్ డివిజన్లు - బడంగ్ పేట, మీర్పేట్ కార్పొరేషన్లు) సమావేశం.. సరూర్నగర్ అశోక ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి కిచ్చెన్నగారి మాట్లాడుతూ... కులగణన ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రిజర్వేషన్లు, సీట్ల కేటాయింపు ఉంటుందని చెప్పారు.మీ నాయకుడిని మీరే ఎన్నుకోండి అనే రాహుల్ గాంధీ గారి సిద్ధాంతంతో... రాష్ట్ర నాయకులను అబ్జర్వర్స్ గా పెట్టి గ్రామస్థాయికి పంపుతున్నారని కేఎల్ఆర్ చెప్పారు.అబ్జర్వర్స్ శివసేనారెడ్డి, ధారసింగ్ మాట్లాడుతూ... పార్టీలో కష్టపడి పని చేసే నాయకులకు తప్పకుండా గుర్తింపు ఉంటుందని చెప్పారు. మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ నేతల అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.అనంతరం డివిజన్ల వారీగా విడివిడిగా భేటీ అయ్యారు.ఈకార్యక్రమంలో సరూర్నగర్ డివిజన్ అధ్యక్షులుగా బోయిని శంకర్ యాదవ్, ఆర్కేపురం డివిజన్ అధ్యక్షులుగా పున్నా గణేష్ నేతలు ఏకగ్రీవం కావటం వారిని కేఎల్ఆర్ అభినందించారు.మీ నాయకుడిని మీరే ఎన్నుకోండి బడుగు బలహీన వర్గాలను బలోపేతం చేసేందుకే కులగణన, రిజర్వేషన్లు

## కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



షాద్ నగర్ /జూన్ 11(మన సాక్షి గొంతుక)హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) బుధవారం కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విచారణ కమిషన్ ముందు హాజరైన నేపథ్యంలో పాలమూరు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ఆయనను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షసాధింపు వైఖరిని తీవ్రంగా ఖండించారు.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ,"తెలంగాణ ప్రజలకు గౌరవంగా నిలిచిన నేతను వ్యక్తిగత స్థాయిలో వేదించడం దారుణం. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కమిషన్ పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోంది. ఇది నిజానికి కేసీఆర్ గారిని బద్నాం చేయాలనే కుట్రే," అని వ్యాఖ్యానించారు.అలాగే, "రాష్ట్ర ప్రజలు ఇప్పుడు నిశ్శబ్దంగా ఉన్నట్టుగా కనిపించవచ్చు%లా% కానీ అన్నీ గమనిస్తున్నారు. సరైన సమయం రాగానే కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారు," అని హెచ్చరించారు.అంతేగాక, "రాష్ట్రాన్ని విడిపించేందుకు, అభివృద్ధికి బాటలు వేసిన నేతపై ఇలా వ్యవహరించడం అన్యాయమే కాదు, దుర్మార్గం కూడా. ప్రజలే తీర్పు చెప్పే రోజు దూరంలో లేదు," అని తెలిపారు.కేసీఆర్ విచారణ ముగిసిన అనంతరం బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయనతో సుదీర్ఘంగా చర్చించిన నవీన్ రెడ్డి, పార్టీ నేతలతో కలిసి భవిష్యత్ కార్యాచరణపై కూడా చర్చించినట్లు సమాచారం.

### నందివన పర్తి గ్రామం సర్వే నంబర్ 2లో

## ఇండ్ల స్థలాలు ఇవ్వాలి.



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:భూభారతి రెవెన్యూ సదస్సుసందర్భంగా నంది వనపర్తి గ్రామంలో ఉన్నా సర్వే నంబర్ 2లో 3 ఎకరాల భూమిలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిప్యూటీ తహసీల్దార్ గ మెమోరండిని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతూ.. 2006-07 సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలకై జరిగిన పోరాటంలో భాగంగా యాచారం మండలంలో ఎత్తున పోరాటం జరిగింది . అనేక మంది పెదలు స్త్రీల పైన కేసులు నమోదయ్యాయి. ఐన భయపడకుండా పోరాటం కొనసాగింది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తలవంచి సర్టిపికట్స్ తయారు చేసి ప్రతి గ్రామానికి కొంత మందికి మాత్రమే అప్పటి హొమ్ మినిస్టర్ సబితా ఇంద్రారెడ్డి సర్టిపికెట్స్ ఇచ్చి స్థలం ఇవ్వకుండా చేతులు దులుపుకున్నారు. నంది వనపర్తిలో సర్వే నంబర్ 2లో 3 ఎకరాల భూమి గ్రామానికి అనుకోని ఉంది. 45 మందికి సర్టిపికెట్స్ తయారు చేసినారు అప్పటి హొమ్ మినిస్టర్ సబితా ఇంద్రారెడ్డి చేతులమీదుగా 5 మందికి సర్టిపికట్స్ ఇచ్చింది. స్థలం చూపలేదు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నారు. ఇంటి స్థలం లేని పేదలకు స్థలం ఇచ్చి ఇల్లు కట్టియ్యాలనీ ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు .ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు ఎం జంగయ్య, యాదయ్య, పాపయ్య ,రాములు, తదితరులు పాల్గొన్నారు.




### కాంగ్రెస్ పార్టీ ద్వారానే

## సామాజిక న్యాయం సాధ్యం

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 11, (మనసాక్షి గొంతుక) :కాంగ్రెస్ పార్టీ ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుదవారం డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ దేశానికే రోల్ మాడల్ గా నిలుస్తుందని అన్నారు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల స్వంత ఇంటి కల సాకారం అవుతుందన్నారు. 13వేల 500కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 3కోట్ల 10లక్షల మందికి ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని తెలిపారు. వ్యవసాయ రంగానికి 24గంటల ఉచిత విద్యుత్, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి అన్ని రాష్ట్రాల కంటే ముందుగా స్పందించి షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్దత కల్పించిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టభద్దత కల్పించాలని శాసన సభలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 15మందితో కూడిన మంత్రివర్గంలో మంత్రులతో పాటు శాసనసభ స్పీకర్ కూడా దళితుడే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, పోగుల సారంగపాణి, ఇనుగాల వెంకటేశ్వర్ రెడ్డి, సింగపురం వెంకటయ్య, నాగరబోయిన శ్రీరాములు, తోట సత్యం, గట్టు రమేష్ గౌడ్, ఆరెల్లి అశోక్ గౌడ్, నీల రాములు, భూర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

### టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కలిసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్

## పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి ప్రతినిధి జూన్ 11 (ప్రజాగొంతుక) : టీపీసీసీ ప్రధాన కార్యదర్శి (జనరల్ సెక్రటరీ) గా ఎన్నికైన సందర్భంగా బుధవారం టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టిపిసిసి జనరల్ సెక్రటరీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ వి. జగదీశ్వర్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు నాయకులను కలుపుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని, కాంగ్రెస్ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తానని, ఏఐసీసీ మరియు టీపీసీసీ ఇచ్చిన ఈ అవకాశం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయని, కాంగ్రెస్ పార్టీ పురోగతి కోసం అలుపులేకుండా పనిచేసేలా నాలో ఉత్సాహం నింపినందుకు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## గున్ గల్ లో భూభారతి రెవెన్యూ సదస్సు



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొని వెంటనే పరిష్కరించుకోవాలని యాచారం ఎమ్మార్వో అయ్యప్ప తెలిపారు. యాచారం మండల పరిధిలోని గునుగల్ గ్రామంలో బుధవారం జరిగిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సులో ఆయన పాల్గొని దరఖాస్తు స్వీకరించారు. భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరికి భూభారతి చట్టం పరిధిలో వెంటనే పరిష్కరించుకునే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తమ సమస్యలను ఎమ్మార్వో అయ్యప్ప కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, అసిస్టెంట్ పవన్, పిఎసిఎస్ చైర్మన్ తొటిరెడ్డి రాజేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు గజ్జి రామకృష్ణ యాదవ్, కొడవగంటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి, మచ్చ లక్ష్మణ్, కాశమల్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, కారు డీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం :రంగారెడ్డి జిల్లా యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో మాల్ గ్రామం వద్ద బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. సాగర్ హైవేపై జరిగిన ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన స్థానికంగా విషాదఛాయలు నింపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్ నగరానికి చెందిన ఐదుగురు స్నేహితులు విహార యాత్ర కోసం కారులో వైజాగ్ కాలనీ కి వెళ్లారు. అక్కడ సంతోషంగా గడిపిన స్నేహితులు అర్ధరాత్రి దాటిన తర్వాత హైదరాబాద్ నగరానికి తిరుగు ప్రయాణం అయ్యారు. మాల్ సమీపంలోని ఎస్సార్ పెట్రోల్ బంక్ రాగానే ఎదురుగా వస్తున్న ప్రైవేటు ట్రావెల్ బస్సు వారి కారును ఢీకొట్టింది. అతివేగంగా ఢీకొట్టడంతో కారు నుజ్జునుజ్జు అయింది. స్పాట్లోనే ముగ్గురు యువకులు మృతి చెందారు. మృతులు హైదరాబాద్ బాలానగర్ కు చెందిన వాస సాయి తేజ(22), మూసాపేటకు చెందిన వాస పవన్ కుమార్(25), రాఘవేందర్ గౌడ్ (25)గా పోలీసులు గుర్తించారు. వీరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం మార్చురుకి తరలించారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరిని చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన ఆ ఇద్దరి పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనపై యాచారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రమాద రహితంగా జాతీయ రహదారులు



స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, జూన్ 11, (మనసాక్షి గొంతుక) :జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణతో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే నాలక్ష్యమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. బుదవారం 163వ జాతీయ రహదారి స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని నిడిగొండ, చాగల్, ఘన్‌పూర్, చిన్నపెండ్యాల, కరుణాపురంలో మంజూరు అయిన 5 ఫుట్ ఓవర్ బ్రిడ్జ ల నిర్మాణానికి ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జాతీయ రహదారుల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి స్థల పరిశీలన చేశారు. చిల్పూరు మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ జాతీయ రహదారి 163 హైదరాబాద్ నుండి భూపాలపల్లి రోడ్డుపైన జనగామ నుండి కరుణాపురం వరకు సరైన రోడ్ సేఫ్టీ చర్యలను గత పాలకులు తీసుకోకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరిగాయని అన్నారు. జాతీయ రహదారి 163 పైన ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి సేఫ్టీ మేజర్స్ తీసుకోవాలని అధికారులకు సూచించారు. అందులో భాగంగా సెంట్రల్ లైటింగ్, గ్రామాల వద్ద ఫుటోవర్ బ్రిడ్జిలు మరియు జనగామ నుండి కరుణాపురం వరకు రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డు పూర్తి చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గట్కరికి విన్నవించినట్లు తెలిపారు. నిడిగొండ, చాగల్, ఘన్‌పూర్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను 5కోట్ల 29లక్షలు, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి 71కోట్ల 60లక్షలతో మంజూరు వచ్చిందని త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ భానుప్రసాద్, టెక్నికల్ అధికారి లింగయ్య, ఈఈ శ్రీధర్ రెడ్డి, డిఈ సతీష్ కుమార్, మామిడాల లింగారెడ్డి, తాళ్లపల్లి సంపత్, తాళ్లపల్లి సమ్మయ్య గౌడ్, గజ్జెల దామోదర్ స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

